క్లుప్తంగా

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి


తనిఖీ చేస్తున్న డీఏవో భాగ్యలక్ష్మి

చొప్పదండి: రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని, ఆరుతడి పంటల సాగులో మెలకువలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి సూచించారు. పట్టణంలోని రైతు వేదికలో మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల, చీడపీడల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏడీఏ ప్రియదర్శిని, ఏవో వంశీకృష్ణ, ఏఈవోలు పాల్గొన్నారు.

ఓటరు జాబితా విడుదల


మడిపల్లి జీపీని సందర్శిస్తున్న ఎంపీడీవో భీమేశ్

జమ్మికుంట: మండలంలోని 20 గ్రామాల్లో రెండో సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిమిత్తం తుది ఓటరు జాబితాను విడుదల చేశామని ఎంపీడీవో భీమేశ్ మంగళవారం తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీల్లోని నోటీసు బోర్డులపై జాబితాలు ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండలంలోని మడిపల్లి జీపీని సందర్శించారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన

మానకొండూర్: మండలంలోని ఈదులగట్టెపల్లి స్టేజీ వద్ద సర్వీస్ రోడ్డు నిర్మాణానికి కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, నేషనల్ హైవే అధికారులతో కలిసి మంగళవారం స్థల పరిశీలన చేశారు. నేషనల్ హైవే 563 రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండగా గ్రామానికి వెళ్లే విధంగా అలాగే కరీంనగర్, వరంగల్ వైపు వెళ్లే విధంగా సర్వీస్ రోడ్డు నిర్మించడం లేదని, దీంతో గ్రామంలోకి, అలాగే ఇతర ప్రాంతాలకు ఎలా వెళ్లేదని గ్రామస్తులు ఆర్డీవో ఎదుట గోడు వెల్లబోసుకున్నారు. స్థల పరిశీలన చేసి నివేదిక అందించాలని హైవే అధికారులకు సూచించారని, నివేదిక ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఆర్డీవో చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు మీస రమేష్, రమణయ్య, దాసరి యాదగిరి, శ్రీనివాస్, రాయినేని రమణయ్య, జిల్లాల ఓదెలు వెంట ఉన్నారు.

పేదింటి యువతి వివాహానికి దాతల సాయం


సామగ్రి అందిస్తున్న రమేశ్, తదితరులు

తిమ్మాపూర్: మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ హైదర్ కూతురు వివాహం 19న జరుగనుంది. కుటుంబ పరిస్థితి అంతంత మాత్రమే. పెళ్లికి సంబంధించిన కొంత సామగ్రి కొనుగోలు చేయలేదు. ఈ విషయం మాజీ ఎంపీటీసీ బండారి రమేశ్‌గౌడ్‌కు తెలియడంతో కొంతమంది దాతల సహాయంతో రూ.32వేల పెళ్లి సామగ్రి కొనుగోలు చేసి కుటుంబ సభ్యులకు అందజేశారు. దాతలు కరివేద సత్యనారాయణరెడ్డి, ఆదర్శ హాస్పిటల్ నిర్వాహకులు రూ.19 వేలు, మామిడి అనిల్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అక్బర్ రూ.ఐదువేల చొప్పున, తాళ్లపల్లి ప్రశాంత్‌గౌడ్ రూ.మూడు వేలు అందించారు. దాతలు,రమేశ్‌కు హైదర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

క్రిమిలేయర్ రద్దు చేయాలి


మాట్లాడుతున్న మొగిలి, నాయకులు

ఇల్లందకుంట: క్రిమిలేయర్ రద్దు చేసి కులగణన ప్రకారం రిజర్వేషన్లు పెంచి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మాలమహానాడు రాష్ట్రకార్యదర్శి మాదాసు మొగిలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడారు. రిజర్వేషన్లు 25 శాతానికి పెంచి వర్గీకరణ చేపట్టాలని కోరారు. క్రిమిలేయర్‌తో భావితరాలకు అన్యాయం జరుగుతుందని, రద్దుకు మాల, మాదిగలు ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శీలం శ్రీనివాస్, కనుమల్ల రామకృష్ణ, భోగం చిరంజీవి, దిలీప్, ప్రవీణ్ తదితరులు పాల్గన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


చొప్పదండి: ఎంపికైన విద్యార్థులు


చిగురుమామిడి: రేకొండ యువకులు మధు, నరేశ్


సైదాపూర్ : దొంత అంకిత్

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ శివారు సైనిక శిక్షణ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు సిద్దార్థ, సురేశ్, చంద్రశేఖర్, రాములు రెజ్లింగ్‌లో, నరేశ్, రోహిత్, రవిచంద్ర బాక్సింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసీ రావు, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోద్‌రాజు, ఇనాక్, బాలసుందర్ రావు, విక్రమ్ అభినందించారు.

చిగురుమామిడి: మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన యువకులు మేకల మధు, పిట్టల నరేశ్ కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి అవార్డులు గెలుపొందారు. యువకులు రాష్ట్రస్థాయి సీఎం కప్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు ఎంపీడీవో మధుసూదన్ తెలిపారు. చిగురుమామిడి నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని గెలుపొందడంతో పాటు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

సైదాపూర్: మండల కేంద్రంలోని వెన్కెపల్లి హైస్కూల్ ఏడో తరగతి విద్యార్థి దొంత అంకిత్ సీఎం కప్ క్రీడల్లో భాగంగా స్విమ్మింగ్ 50 మీటర్ల విభాగంలో విజయం సాధించి జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. అంకిత్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ కుమారుడు కాగా విద్యార్థి విజయంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నైపుణ్యాలు మెరుగుపడేలా బోధించాలి


మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రావు

హుజూరాబాద్: విద్యార్థుల్లోని నైపుణ్యాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు అన్నారు. మండలంలోని చెల్పూర్ జెడ్పీహెచ్‌ఎస్‌ను మంగళవారం సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని, ఉపాధ్యాయులు పటిష్ట బోధన చేయాలని, పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు రీడింగ్, రైటింగ్ స్కిల్స్‌పై దృష్టి పెట్టాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు వచ్చేలా విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లో ఇంగ్లిష్ స్కిల్స్‌ను పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అనురాధ, ఉపాధ్యాయులున్నారు.

సన్మానం


నాయకులను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ గన్నేరువరం అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి

గన్నేరువరం: ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల్లో గెలుపొందిన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశరాజ్ అనిల్, మానకొండూర్ నియోజకవర్గ కార్యదర్శి దేశరాజ్ నవీన్, మండల అధ్యక్షుడు రాపోలు నవీన్‌ను పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బూర వెంకటేశ్వర్లు మండలకేంద్రంలో మంగళవారం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొలువుల రవీందర్, నాయకులు బుర్ర తిరుపతిగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, న్యాత జీవన్, రాజయ్య, రాపోలు హరీశ్, మునిగంటి రాములు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ



మందులు పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

రామడుగు: మండలంలోని రామడుగు, గుండి గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడారు. ఓపీడీ సేవలు, సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. రికార్డులను తనిఖీ చేసి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సనాజవేరియా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకోవాలి

మానకొండూర్: ప్రజలందరూ తప్పనిసరిగా టీబీ పరీక్షలు చేయించుకోవాలని జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ రవీందర్ కోరారు. టీబీ క్యాంపెయినింగ్‌లో భాగంగా మంగళవారం మండలంలోని చెంజర్ల గ్రామంలో వ్యాధిపై అవగాహన కల్పించారు. ప్రజల ఆరోగ్యం బాగుండాలనే ప్రభుత్వం అనేక వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని, ఎలాంటి రోగాలున్నా మొదట వైద్య పరీక్షలు చేయించుకోవాలని టీబీపై అపోహలు వద్దని సూచించారు. వైద్య పరీక్షల అనంతరం వైద్యులు సూచించిన మందులు వాడితే వ్యాధి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య, మహ్మద్ సల్మాన్, సుకద, సీహెచ్‌వో రాజ్‌నాయక్, సూపర్‌వైజర్ జుబేర్, ఎస్‌టీఎస్ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ ఎన్నికలు


గునుకులకొండాపూర్‌లో లక్ష్మయ్యకు నియామక పత్రం అందిస్తున్న శంకర్

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి, గునుకుల కొండాపూర్, గుండ్లపల్లి గ్రామాల్లో మంగళవారం బీజేపీ బూత్ కమిటీ ఎన్నికలు పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జంగపల్లి 203వ బూత్ అధ్యక్షుడిగా చొక్కల్ల రాజ్‌కుమార్, గునుకులకొండాపూర్ 245వ బూత్ అధ్యక్షుడిగా చొక్కల్ల లక్ష్మయ్య, గుండ్లపల్లి 248, 249వ బూత్‌ల అధ్యక్షులుగా ముదిగంటి జలపతిరెడ్డి, హనుమండ్ల రాజిరెడ్డిని ఎన్నుకున్నారు. మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ జగన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అజయ్‌వర్మ, హుజూరాబాద్ ముత్యంరావు, ప్రధాన కార్యదర్శులు పర్శరాములు వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రామచంద్రం, దళిత మోర్చా అధ్యక్షుడు రాజు, మండల కార్యదర్శి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ మల్లేశం, స్వామిరెడ్డి, లక్ష్మణ్, రాజిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఆంజనేయులు, సంతోష్, నరేశ్, మహేశ్, రవి, కనకయ్య, మల్లేశం, రాములు పాల్గొన్నారు.

కోతులు, పందుల బెడద తట్టుకోలేకపోతున్నాం


గ్రామసభలో పాల్గొన్న అధికారులు, గ్రామస్తులు

చిగురుమామిడి: చిగురుమామిడిలో కోతులు, పందుల బెడద తట్టుకోలేక పోతున్నామని గ్రామస్తులు ఆరోపించారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ప్రత్యేకాధికారి, ఎంపీడీవో మధుసూదన్ దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. కోతులు ఇంట్లో సామగ్రిని ఎత్తుకెళ్తున్నాయని, పందులు చనిపోతే దుర్వాసన తట్టుకోలేకపోతున్నామని, ఎస్సీ కాలనీలో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కోతులు, పందుల నివారణకు గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించి కమిటీ వేస్తామన్నారు. ఎస్సీ కాలనీలో పాత పైపులైన్ వల్ల తాగునీటి సరఫరాకు ఇబ్బంది ఉన్నప్పటికీ, ఏఈతో ఎస్టీమేట్ వేసి కొత్త పైపులైన్ వేస్తామన్నారు. గ్రామసభలో చిగురుమామిడి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఏంజెల్ ప్రెసిల్లా, ఎస్సై బి. రాజేశ్, ఏఎన్‌ఎం స్వరూపారాణి, మాజీ వార్డు సభ్యుడు, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్, గ్రామ ప్రముఖులు శివాంజనేయులు, కవ్వంపల్లి సంజీవ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఐకేపీ సీసీ సత్యం, తదితరులున్నారు.

రోడ్డు విస్తరణ చేయాలి

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామంలో రోడ్డు విస్తరణ చేయాలని సామాజిక కార్యకర్త చల్ల రాజ్‌కుమార్ మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కేశవపట్నంలో అనంతుల కొండాల్ ఇంటి నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు 33 ఫీట్ల మేర విస్తరణ చేయాలని గతంలో గ్రామపంచాయతీ తీర్మానం చేసిందని, ఇళ్ల యజమానులకు జీపీ అధికారులు నోటీసులు అందించారని, స్వచ్ఛందంగా రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న వాటిని కూల్చేస్తామని చెప్పిన యజమానులు గడువు ముగిసినా కూల్చలేదన్నారు. ఇరుకుగా ఉన్న రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు విస్తరణ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మరమ్మతుచేపట్టాలి

హుజూరాబాద్: యాసంగిలో చివరి ఆయకట్టు నీరు అందేలా డీబీఎం–16 కాలువ మరమ్మతు పనులను నీటి పారుదల శాఖాధికారులు వెంటనే చేపట్టాలని కాలువ మాజీ వైస్ చైర్మన్ సొల్లు బాబు మంగళవారం ప్రకటనలో కోరారు. హుజూరాబాద్ మార్కెట్ యార్డ్ నుంచి రాఘవరెడ్డి పేట వరకు ఉన్న కాలువకు మరమ్మతులు చేయాలన్నారు. కాలువకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగాయని, పలుచోట్ల ధ్వంసమైందని, వెంటనే మరమ్మతు చేసి నీరు అందేలా చూడాలన్నారు.

సభ్యత్వ నమోదు పూర్తిచేయాలి

సైదాపూర్: సీపీఐ సభ్యత్వ నమోదు ముమ్మరం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బత్తుల బాబు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ మండల కార్యవర్గ సమావేశం పుట్ట సంపత్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో బాబు మాట్లాడుతూ.... పార్టీ పిలుపుమేరకు మండలంలో అత్యధిక సభ్యత్వాలను తొందరలో పూర్తి చేయాలని కోరారు. సభ్యత్వాల ముగింపు తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కార్యక్రమాలు చేపట్టి ఒత్తిడి పెంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దొనికేనా అనిల్, మండల కార్యవర్గ సభ్యులు కొమురయ్య, జడల రాజేశం, ఓదునాల వెంకటేష్, భాషవేణి శ్రీనివాసు, నలువల రవి, కొమ్ముల సమ్మయ్య పాల్గొన్నారు.

సిండికేట్‌పై విచారణ జరపాలి

హుజూరాబాద్: పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా మద్యం సిండికేటుపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విచారణ జరపాలని ప్రపంచ వినియోగదారుల హక్కుల జిల్లా వైస్ చైర్మన్ కోయల్ కార్ శ్యామ్ మంగళవారం ప్రకటనలో కోరారు. వైన్‌షాపుల నిర్వాహకులు సిండికేట్‌గా మారి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని సమగ్ర విచారణ జరపాలని అన్నారు.

వృద్ధుడి చేరదీత

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామ పరిధిలోని స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమంరెండు కాళ్లు లేని సిరిసిల్లకు చెందిన అనాథ వృద్ధుడు దాసరి సమ్మయ్యను చేరదీసింది. సమ్మయ్య కరీంనగర్ బస్టాండ్‌లో భిక్షాటన చేస్తుండడంతో కరీంనగర్ పోలీసులు ఆశ్రమానికి సమాచారం అందించారు. వెంటనే వృద్ధుడిని ఆశ్రమానికి తీసుకువచ్చామని నిర్వాహకుడు మంచికట్ల శ్రీనివాస్ తెలిపారు.

ఆకతాయిల ఆగడాలు

శంకరపట్నం: దేవాలయంగా భావించాల్సిన పాఠశాలల్లో ఆకతాయిల ఆగడాలు హద్దులు దాటుతున్నాయి. మండలంలోని ఏరడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్లాలు విరగొట్టి, వరండాలో మలవిసర్జన చేసిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలకు చేరుకోగానే భరించలేని వాసన వచ్చింది. వరండాలో ఆకతాయిలు మలవిసర్జన చేసి, నల్లాలు విరగొట్టారని గుర్తించారు. దుశ్చర్యను హెచ్‌ఎం గ్రామ వాట్సాప్ గ్రూపులో పోస్టు చేశాడు. పాఠశాలకు గేటు లేకపోవడంతో ఆకతాయిలు ఈ చర్యకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. సెలవు దినాల్లో మద్యం సేవిస్తున్నారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు గస్తీ ముమ్మరం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముందస్తు అరెస్ట్

జమ్మికుంట: అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హుజూరాబాద్ నియోజకవర్గ దళితబంధు సాధన సమితి సభ్యులను మంగళవారం ముందస్తు అరెస్ట్ చేశారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో కొలుగూరి నరేశ్, మంద రాజేశ్, కొలుగూరి రాకేశ్ తదితరులున్నారు.

బస్టాండ్ ఏర్పాటు చేయాలి


బస్టాండ్ ఏర్పాటు చేయాల్సిన కూడలి

జమ్మికుంట: మండలంలోని వెంకటేశ్వరపల్లి, కోరపల్లి గ్రామాల మధ్య అంబేడ్కర్ విగ్రహం వద్ద బిజిగిరిషరీఫ్, పోతిరెడ్డిపల్లి, విలాసాగర్, కోరపల్లి నాలుగు కూడళ్లలో ప్రయాణికుల కోసం బస్టాండ్ ఏర్పాటు చేయాలని వెంకటేశ్వపల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు. మూడు కూడళ్లలో రెండు వరసల రోడ్లు వేశారని, ప్రజలు, ప్రయాణికులు నిల్వనీడ లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. విలాసాగర్, పోతిరెడ్డిపల్లి నుండి వచ్చే ట్రాక్టర్లు వేగంగా రావడం వల్ల రోడ్డు ప్రక్కన ఉన్న ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారని, గతంలో కూడళ్ల వద్ద రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయని, ఇప్పటికైనా వాహనాల రద్దీ, రాకపోకలు పరిశీలించి బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు.



రామడుగు: మండలంలోని వెదిర జిల్లా పరిషత్ పాఠశాల వెనుక పైపులైన్ లీకేజీకి అధికారులు మరమ్మతులు చేయించారు. 'సాక్షి'లో మంగళవారం ప్రచురితమైన వాట్సాప్ కథనానికి అధికారులు స్పందించారు. లీకేజీ ప్రాంతంలో నూతన పైపులైన్ వేశారు. దీంతో తాగునీరు కలుషితం కాదని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫోటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 8848408781, 8790144227

ముందస్తు క్రిస్మస్ వేడుకలు


నెల్సన్ దంపతులను సన్మానిస్తున్న పాస్టర్లు

హుజూరాబాద్: పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో హుజూరాబాద్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేశారు. జాతీయ పాస్టర్ డాక్టర్ జడ్సన్ అబ్రహాం హాజరై దైవ సందేశం వినిపించారు. రంగాపూర్ చర్చి పాస్టర్ డాకర్ నెల్సన్ దంపతులను నియోజకవర్గ పాస్టర్లు సన్మానించారు. అనంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద దాట్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్స్ కమిటీ అధ్యక్షుడు దేవిరాజు, సెక్రెటరీ సారంగపాణి, ట్రెజరర్ జోసఫ్, సీఎస్ఐ పాస్టర్ రెవరెండ్, ఇసంపల్లి జాన్‌బాబు, జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వద్లూరి వాసు, సందేల వెంకన్న, ఇమ్మడి దయాకర్, సొల్లు బాబు, సొల్లు సునీత, పాక సతీశ్, వేల్పుల రత్నం, ప్రభాకర్, ఎర్ర రవీందర్, ఏలేటి, రామరాజేశ్వర్ పాల్గొన్నారు

వెండి ఆభరణాలు బహూకరణ


ఆభరణాలు బహూకరిస్తున్న దాతలు

చొప్పదండి: పట్టణంలోని జ్ఞాన సరస్వతి అమ్మవారికి వెండి అభయ హస్తం ఆభరణాన్ని పట్టణానికి చెందిన గుర్రం విజయ, కొమురెల్లారెడ్డి దంపతులు మంగళవారం బహూకరించారు. వీరి కూతుర్లు దూదిపాల సృజన, ఏనుగు సుజాత ఉద్యోగం చేస్తూ ఆలయానికి తమవంతుగా ఆభరణాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు సింహాచలం జగన్మోహన్ స్వామికిరు. కార్యక్రమంలో అర్చకులు భాష్యం నవ్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు భూమిపూజ

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామంలో పురాతన వేణుగోపాలస్వామి ఆలయం పున ఃనిర్మాణానికి బుధవారం భూమిపూజ చేపట్టనున్నామని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. భూమిపూజలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొంటారని, గ్రామస్తులు, భక్తులు పాల్గొనాలని కోరారు.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి


పెన్షనర్స్ డేలో రిటైర్డ్ ఉద్యోగులు

హుజూరాబాద్: పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని తెలంగాణ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ అన్నారు. పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జాతీయ పెన్షనర్స్ డే నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్‌పీఎస్, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడు కట్ట నాగభూషణచారి, జిల్లాశాఖ ట్రెజరరి తిరుమలయ్య, జమ్మికుంట అధ్యక్షుడు గరిగ చంద్రయ్య, హుజూ రాబాద్ అధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, సయ్యద్ మునురుద్దీన్, రామస్వామి, సంఘం బాధ్యులు వీరస్వామి, శీలం మల్లేశం, మారెపల్లి మొగిలయ్య, మేకమల్ల సుధాకర్, పరాంకుశం, సనత్‌కుమార్, తాటిపాముల కనుకయ్య, దొంత హరికిషన్, గంగిశెట్టి సాంబయ్య తదితరులున్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జాతీయ పెన్షనర్స్ డే పురస్కరించుకొని పెన్షనర్లకు సన్మానం చేశారు. 22 మందిని ఆర్డీవో రమేశ్, ఎస్‌టీవో శివరామకృష్ణ, ఎంపీడీవో సునీతలు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ, మేనేజర్ సురేష్, పెన్షనర్లు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి


గంగాధర: వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


చిగురుమామిడిలో మామిడి అంజయ్య

సాక్షి నెట్‌వర్క్: లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందని, దళితులు, గిరిజనులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం, పోలీసుల వేధింపుల నుంచి రైతులను కాపాడాలన్నారు. రైతులు 35 రోజులుగా జైల్లోనే మగ్గుతున్నారని ఆరోపించారు. అక్రమంగా అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలన్నారు. రైతుల విషయంలో ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని కోరారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయటడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.